కథానిక:

# నరమేధ

## 'కౌండిన్య'

(మోహనలాల్ మహతో కథకు అనువాదము)

ప్రపంచ పటముమీద ఒక దేశ ముంది ... అక్కడి నివాసులు ఎప్పుడూ, యజ్ఞము, జపము, తపము, హోమాలలో మునిగిపోయి ఉంటారు గోమేధ, అజమేధ మొదలైన మేధలన్నీ ఇప్పుడైతే పోయాయి, కాని గౌరవమేధ, మానవతా మేధ జీవనమేధ, ప్రేమమేధ, ఇత్యాది మేధలిప్పటికీ ఉన్నాయి. ఈ యజ్ఞాలవి సాధారణంగా ఆదేశపు పెద్దలే చేస్తుంటారు. అక్కడి న్యాయశాస్త్రంకూడా వారికే అనుకూలంగా ఉన్నది....ఆదేశపు పేరెత్త వద్దు. ఏమీ అంటే?—ఇప్పుడు ఉదయం, మేము కాఫీకూడా తీసుకోలేదు, ఇంకా....శాంతం పాపం!

* * * *

సాయంత్రం నాలుగై ఉంటుంది. పొగరంగు మేఘం వల్ల నదీతల మింకా బూడిదరంగుగాను, నీ రింకా బూడిదరంగుగాను కనబడుతోంది. కెరటాలు గట్టున కొట్టుకొని కల్, కల్, ఛల్, ఛల్ శబ్దము చేస్తున్నవి నదిఒడ్డున ఉన్న రెండు మూడు నావలు తాళమందుకుని నాట్యము చేస్తున్నవి. నదీతీరము నిర్జనంగా ఉన్నది. పెద్దరేవులో నలుగు రైదుగురు-కూలీలా కనబడుతున్నారు-మనుష్యులు.స్నానంచేస్తూ కాళ్లు చేతులు తోముకుంటున్నారు. పక్కరేవు శ్మశాన రేవు రెండు మూడు చితుల్లోనుంచి పొగవస్తోంది. ఒకశవము చితిమీద ఉన్నది. నలుగురైదుగురు చితిని సర్దుతున్నారు. ఇద్దరు చిన్నపిల్లలు గాబరా పడుతూ, ఒక అకాలవృద్ధ యువకునిదగ్గర నిలబడి ఉన్నారు సంధ్యాకాల మవుతోంది.

చితి తడిపుల్లలతో అమర్చబడి ఉన్నది. నేను నిశ్శబ్దంగా ఈ దృశ్యము చూస్తున్నా. "మానవజీవిత మెంత గడ్డిపరకలా గున్నది! కాస్త గాలి వేసిందో లేదో ఈ గడ్డి నెరుసు ఆరిపోయింది. జీవితంలోని సమస్తకోరికలు, కాంక్షలు, ప్రేమ, చింత, రాగ ద్వేషాలు ఒక్కరెప్పపాటులో సాఫ్!"

ఇట్లాంటి భావుకతాజన్య నానాప్రకార కల్పనలతోను, రకరకాల ఆలోచనలతోను కల్లోలమైంది, నా మెదడు.

ఇద్దరు మనుష్యులు, అనిచ్ఛతో నున్నట్లుగా ముందరికి వచ్చారు. శవముమీది గుడ్డ తొలగించబడింది—చిరుగులగుడ్డ—చూస్తే, శవ మొక స్త్రీది. పాలిపోయిన మొగము, దించుకుపోయిన అరమూత కన్నులు, చిక్కిన శరీరముమీద, రక్తపుడాగులతో నిండిన ఒక మాసిన కోక-పెద్దపెద్ద ఎర్రని, నల్లని డాగులు భయంకరంగా ఉన్నై. 'ఏమిటిది!' అని నేనొక్కసారి ఆపాదమస్తకము కంపించిపోయాను. అనుకున్నాను: 'ఈమె, ఎత్తయిన స్థలంనుంచి పడిపోయైనా ఉండాలె, లేదా ఎవరైనా ఈమెను ఖూనీ చేసిఉండాలె' అని ఆ మృతస్త్రీయొక్క చేతులకి లక్కగాజుల జత ఒకటి, నుదుటిమీద కుంకమ బొట్టుయొక్క మచ్చ ఉన్నాయి. ఆమె ప్రశాంత ముఖముమీద పరిస్థితిప్రహారముల చిహ్నాలు ముద్రితములై ఉన్నాయి. శవము స్నానముచేయించడానికని కొంచెము ఎత్తబడింది. ఇంతవరకు చకితనేత్రాలతో చూస్తున్న పిల్లలు 'అమ్మా!' అని, హఠాత్తుగా బావురుమన్నారు. ఆ అకాలవృద్ధ యువకుడు—ఎముకలు పొడుచుకువచ్చిన ఛాతీతో, దవడలు దించుకుపోయిన పొడుగుముఖంతో, అస్వాభావికంగా ఉన్న,ఆ యువకుడుకూడా గొల్లుమన్నాడు.


రక్తపుమరకలపై ఆకర్షింపబడిన నా ధ్యానము ఈ కరుణామయ తుపానులో ఊగిసలాడింది. నామీద నాకే కోపము వచ్చింది, ఇక్కడి కెందుకు వచ్చానా అని విచారము కలిగింది. కాని, నా ఈ మూగ ప్రశ్నకి జవా బెవరు చెప్పుతారు? నది ప్రవహిస్తూ ఉన్నది వృక్షాలు, తరంగాలు అల్లల్లాడుతున్నవి. వీటికి నాప్రశ్నకి జవాబిచ్చే సావకాశంలేదు. ఇక మిగిలిన దెవరయ్యా అంటే. శవసంస్కారము చేయ వచ్చిన వీరు. వారిని మొదటినుంచి ఒక విషమ ప్రశ్న వేధిస్తోంది—ఏమిటది? ఈ తడిమొద్దులైన పుల్లల చితి అంటుకుని ఆరిపోవడానికి నాలుగు గంటలు పట్టుతుందా, ఆరుగంటలు పట్టుతుందా?అని. రాత్రి సమీపించినదిగా!

నా కళ్లజోడుమీద మేఘంతో తగవులాడి వచ్చి నాలుగైదు మృదుకణములు పడ్డవి కళ్లజోడు తుడుచుకోబోయిన నేను నా కళ్లనుకూడా తుడుచుకున్నాను: ఇది నా నిర్బలత్వమా, లేక మానవత్వమా, పరమాత్మకే తెలియాలి!

మరే! సంధ్యాకాలమైంది. మేఘాలు గాలిలో పరుగులిడుతున్నాయి. నది తన పూర్ణ యవ్వనపు మదముతో నడుస్తోంది. నిర్జనం. శ్మశానపు. కాలిన, తడిసిన భూమిపైన—బొగ్గులు, సగంకాలినకర్రలు, వెదజల్లబడిఉన్నవి.

## 2

ఏరేవున నిలబడిఉన్నానో, అక్కడ ఒక చిన్న పాక,టిన్నురేకు పాక—ఒకటి ఉంది. రెండు మూడు సన్నసన్నని స్తంభాలమీద ఒక టిన్నురేకు—పది పన్నెండడుగుల పొడుగుది, ఐదారు అడుగుల వెడల్పుది—వేసి ఎవరో మహానుభావుడు తనకోసము స్వర్గద్వారం తెరిపించుకున్నాడు. ఈ పాకగోడల మీద బొగ్గు, ఇటికముక్కలతోటి సంఖ్యాతీతమైన పేర్లు రకరకాల లిపులలో వ్రాయబడిఉన్నాయి. నేల మీద నిప్పంటించడంమూలాన్న నల్లని గుండ్రని మచ్చ లున్నాయి. ఒకచోట బూడిద, బొగ్గు పగిలిపోయిన చిల్మగొట్టాలు పడిఉన్నాయి. ఎవరో బావాజీ ఇక్కడ మకాం వేశాడు.



గీతా పారాయణము

మేఘం గట్టిగా గర్జించింది. ఒక వర్షపుజల్లు వచ్చింది. చితికి నిప్పంటించి అంత్యేష్టిసత్కారకర్త ఈ ధర్మశాలలోని ఒక మూలకి పరుగెత్తుకువచ్చాడు. నేనూ ధర్మశాల శరణుజొచ్చాను. బావాజీ నా శుభ్రమైన దుస్తులు చూచి ఒక చిరిగిన చాప వేశాడు. ఆ చాపమీద కూర్చుని ఎవరో క్షవరం చేయించుకున్న బాపతు తడివెంట్రుకలు అక్కడక్కడ ఉన్నాయి. సాధుమహాశయుడు గొట్టములో నిప్పువేయ నారంభించాడు.

శవసంస్కారకర్తలలో ఒకడు ఇంకొకడితో అన్నాడు: "భజరాం, ఆ దురదృష్టవంతురాలి దురదృష్టం చూశావ్! చనిపోయినా, ఆమె దుర్దశ అంతం కాలేదు! వర్షం పడుతోంది. బుస్సుమని చితి ఒకసారి ఆరిపోయింది. ఇట్లా జరుగుతుందని తెలిస్తే గంగానదిలోనే పారవేద్దుమే!"

భజరాం అన్నాడు: "మన బీదవాళ్లకి టికానా ఏముంది? భగవంతుడికే మనమీద కోపం వచ్చినప్పుడు, ఇంకా సుఖమేమిటి? మన మొకవేళ శవాన్ని గంగానదిలో పారవేసినా, బహుశః గంగానదికూడా. ఎండిపోతుందేమో!

నే నిక ఊరుకోలేకపోయాను ఆ బీదస్త్రీయొక్క బట్టలమీది రక్తం నా కళ్లలో మెదుల్తోంది. ఊరుకుందామనుకున్నా ఊరుకోలేకపోయాను అన్నాను -

"ఏమయ్యా, ఆమె ఎట్లా చనిపోయింది? ఎక్కడి నుంచైనా పడిపోలేదుకదా!"

ఆమెభర్తయైన భజరాం అన్నాడు: 'అయ్యా, పుత్రుడు వచ్చి పోయిందండి. ముగ్గురుపిల్లల్ని నా నెత్తిని వదలిపోయింది. క్షయవల్ల నేను చావడానికి సిద్ధంగా ఉన్నాను. ఏమి చెప్పను స్వామీ! నేను చాలా అభాగ్యుణ్ణి. ఇదిగో ఇద్దరు పిల్లలు. మూడో వాడికి ఏడురోజుల వయస్సు."

అతని కళ్లవెంబడి యమునా గంగలు ప్రవహించాయి.

* * * *

రోగి భజరాం, తనకథ దగ్గుతూ, దగ్గుతూ విన్నవించాడు .... జాతి కతడు గొల్లవాడు. బీదతనంవల్ల 'ఝరియా' లోని ఒక బొగ్గుగనిలో పనికి కుదిరాడు. చిన్నతనము—ఇప్పుడు గతించిన ఆమె ఆరోజుల్లో అక్కడి కూలీలలో ఒకతని కూతురు; అప్పటికి చాల చిన్నపిల్ల.

యవ్వనపు మదంలో అతడు దిట్టమైన కూలి. అతని విశాల వక్షస్థలంలో కనిపిస్తున్నట్లు అతడు 9 లేక 10 గంటలు రాక్షసుడులాగ గనిలో పనిచేసేవాడు. రాత్రిఅంతా కల్లుతాగి అల్లరి చేసేవాడు. గని గొయ్యిదగ్గరే ఒక విశాలమైన కల్లుపాక ఉండేది. అది కూలీలకి స్వర్గం (నరకం?) అని చెప్పవచ్చు. దినమంతా ఘోరమైన రాళ్ళతో యుద్ధంచేసి అలిసిపోయిన కూలివాళ్ళ మనోవినోదముకోసం, వారి ఆరోగ్యపుసంపాదన ననుభవిస్తూన్న గని యజమానులు. ఆరోగ్యప్రదమైన కల్లుపాకను స్థాపించారు.

కూలీలసంపాదన ఏవిధంగాఖర్చైపోయేది ఇక్కడ చెప్పడం అనవసరం. భజరాం ఒక్కడేకాదు, అనేక మంది అతనితో సమానమైన కూలీలు తమ జీవన రసాన్ని గనిలో ఎండింపజేశారు—అతడు అనంఖ్యాకములైన చీమలలో ఒకచీమ. కుక్కలు, పిల్లులలాగ వీధివారని ధూళిలో నిశ్శబ్దంగా మరణించే అభాగ్యులలో ఒకడు.

అతడు తాను ప్రపంచంలో ఒంటరిగాడు కాదని తెలుసుకున్నాడు. అతని జీవితాన్ని సుఖమయంగా గాని, దుఃఖమయంగాగాని చేయడానికి ఒక స్త్రీకూడా ఉన్నదని తెలుసుకున్నాడు .. రెండుమూడు మాసాల వరకు అతడు కల్లుత్రాగడం మానేశాడు. క్రొత్త జీవనసహచారిణికి సౌఖ్యములలో లోటులేకుండా చేశాడు. భార్యపేరు మంగళా, మంగళా చిన్నపిల్ల అయినా, మొదటిరోజునుంచికూడా తన కర్తవ్యాన్ని గ్రహించింది. ఆరోజున, రాక్షసిబొగ్గు చితకకొట్టి నిప్పంటించడం చేతకానప్పుడు, భజరాం స్వయంగా నిప్పంటించి అన్నపుకుండ ఎక్కించాడు. ఇద్దరూ కలిసి తయారుచేసిన ఆ భోజనపురుచీ—పప్పు సరిగా ఉడకకపోయినా, కూర మాడిపోయినా—భజరాం ఎన్నడు మరిచిపోలేడు.

క్రమంగా భజరాం పూర్వపు అలవాటులలోకి పడ్డాడు కల్లు తాగుతున్నాడు, తెల్లవార్లు చుట్టుప్రక్కలవాళ్లని నిద్రపోకుండా 'హంగామా' చేస్తున్నాడు ఇప్పుడు మంగళా ఒక చిన్నశిశువుయొక్క చిన్ని మృదువైన గుప్పిట్లలో బంధింపబడిపోయింది.

అందుచే భజరాం విశృంఖలంగా తిరుగుతున్నాడు. మనసు కలిగినప్పుడు ఆమెను కొట్టడానికి వెతుకుతాడు, దొరికినప్పుడు బాగా కొట్టడం, లేకపోతే—మంగళా పిల్లవాడితో పొరుగిళ్లలో దాగుకున్నప్పుడు—తిట్లుతిట్టడం—ఇది పరిపాటైపోయింది. ఒక్కొక్కసారి మంగళా అతని వీపుకు తగిలిన గాయాలకి పట్టీలు వేయవలసివచ్చేది.

ఈవిధంగా స్వాస్థ్యం చెడటంవల్ల, దుమ్ములో ధూళిలో, గాలిలేని గని లోపలిభాగంలోని పనివల్ల అతనికి క్షయ పట్టుకున్నది. నెలకు పదిరోజులు పనికి వెళ్లటం, మిగిలిన 20 రోజులు మంచంమీద పడియుండి మంగళా కులోద్ధరణచేయటం జరుగుతోంది.

## 3

పదహారేళ్లు, దెబ్బని. ఎనుబదివేల మణుగుల బొగ్గునైనా అతడు మోసిఉన్నాడు. కాని పని పూర్తి కాలేదు. శరీరము మాత్రము పాడైంది. కోపము ఎక్కువైంది. ఇక తప్పనిసరిగా, తన కష్టకథను, కరుణకథను యజమానితో చెప్పుకున్నాడు. యజమాని చాల దయగలవా డవటంచేత భజరాంపని అతనిభార్యకి ఇవ్వడానికి ఒప్పుకున్నాడు. కృతజ్ఞతాశ్రువులతో భజరాం పులకితుడయ్యాడు. ఇరవైసంవత్సరాలు బానిసత్వముచేసి నరక మనుభవించి ప్రస్తుత పరిస్థితికి వచ్చినచోట, ఈలాభం మాత్ర, మే మంత తక్కువా?....

మంగళా 'కూలి' అయింది. భజరాం 'తల్లి' అయ్యాడు. ఆమె కిద్దరు మగపిల్లలు—సాక్షాత్తుగా తండ్రిపోలికే: దోవ వెళ్లేవారికి తమ 'తిట్లచదువు' తెలియచేయడం, 'మోరి' లోని బురదనీరు అపరిచితులమీద చిమ్మడం- ఇది వారి నిత్య దైనికచర్య. మంగళా గనిలోనికి వెళ్లుతూ అన్నది, 'అబ్బాయీ, నాన్నని ఏడిపించక ఆడుకోండి, నేను సాయంత్రానికి వస్తా—"

పెద్దకుర్రవాడు, ఐదు ఏళ్లుంటాయి, తల్లి చెంప నొకదెబ్బవేసి 'నాన్నా, లంజగొడుకు' అని ఒక తిట్టు ప్రసాదించాడు మంగళా చీపురుతీసుకు కొట్టబోతే కుర్రవాడు ఇటికముక్కలవర్షం కురిపించాడు. మంగళాకు తలుపు వేసుకోవలసివచ్చింది.....

దినములు గడవ నారంభించాయి. భజరాంకు జ్వర మెక్కువవుతోంది. పథ్యంపేరిట త్రాగుడు సాగుతూనే ఉన్నది. ఉదయం 6 మొదలు రాత్రి పదివరకు మంగళా శ్రమపడవలసివస్తోంది. రెండు మాసముల గర్భిణిగా ఆమె గనికి వెళ్ల నారంభించింది. గర్భలక్షణము లిప్పటికి పూర్తిగా కన్పించ నారంభించినవి. ఏసమయంలో పశుపక్షులకు కూడా విశ్రాంతి అవసరమో అట్టి సమయంలో మంగళా కఠినపరిశ్రమ చేయవలసివస్తోంది.

ఏడు మాసము లామె ఎట్లో గడపగల్గింది. ఇక ఎనిమిదవమాసము ఆమెకు యముడులా వచ్చింది. మంగళా చనిపోతేమాత్రం 'గని దేవత' కేమిలోటు. ఒక్కరుకాదు లక్షలమంగళాలు తమ ప్రాణాల నామెకర్పించడానికి సిద్ధంగా ఉన్నారు....దరిద్రదేశంలో మనుష్యులప్రాణాలకి విలువేమిటి?

ఒకరోజు కూలీల జమేదారు బెత్తంతో ఆమె గర్భాన్న కొట్టుతూ, "ఏమిటిది, బొగ్గెత్తుకుపోదామనుకుంటున్నావా?" అని అన్నాడు. ఈ అవమాన జనకపరిహాస మామెకు ఏడ్పు తెప్పించింది. లజ్జ వల్ల ఆమెముఖం వివర్ణమైంది. చుట్టుప్రక్కలనున్న కూలీలు రాక్షసులలాగ అట్టహాసం చేశారు!

నవమమాసం వచ్చింది. మంగళా జబ్బుపడిపోయింది. నొప్పులవల్ల బాధ శరీరమంతా వ్యాపించింది. భజరాం గాబరాపడి పొరుగింటి వృద్ధస్త్రీని పిలుచుకువచ్చాడు. ఆమె అన్నది—'అసమయంలో పురుడు రాబోతోంది.'

ధన, సాధన, స్వాస్థ్య, హీనుడైన భజరాం కలవరపడుతున్నాడు. ఆ వృద్ధస్త్రీ కాళ్లమీద పడ్డాడు. ఆమె చేతనైనసాయం చేస్తానన్నది.

వారంరోజులు మంగళా బాధపడుతూనే ఉన్నది స్పృహ తెలిసినప్పుడు, పిల్లలు, భర్త ఏమైపోయినారో అని అడుగుతూనే ఉన్నది. మూలుగుతూనే ఉన్నది. తలదగ్గిర కూర్చుండి భజరాం విసురుతూనే ఉన్నాడు. పిల్లలు అల్లరి మాని ఒకమూల కూర్చునే ఉన్నారు. పగలు పర్వతాలులాగ గడిస్తే రాత్రుళ్లు హిమాలయపర్వతా లవుతున్నాయి.

ఒకరాత్రి, శ్రావణమాసపు మేఘాలు ఆకాశాన్నధిగమించి పెద్దపెద్ద చినుకులతో వర్షిస్తున్నాయి, గాలివల్ల చెట్ల మొదళ్లు పెకలించపడుతున్నాయి—మంగళాకు ఒక చిన్నపిల్లవాడు పుట్టాడు. మంగళా మూర్ఛిల్లినది.

ప్రతిముహూర్త మామె స్వాస్థ్యము చెడుతోంది. ఆమె శరీరమునుంచి రక్తధార ప్రారంభించింది. 'లేడీడాక్టర్' అవసరముంది. కాని ఆ ఆలోచనే అసంభవం భజరాంకు. ఔషధము లేదు, సముచిత సేవా లేదు. మంగళా క్రమంగా ఉషఃకాలపు నక్షత్రమైంది. సహాయంకోసం భజరాం పడుతూ లేస్తూ మేనేజర్‌దగ్గరకు వెళ్లితే ఆయన లేడు. 'ఎప్పుడు

(20 వ పేజీ చూడుడు)

## నరమేధ

(11-వ పేజీ తరువాయి)

వస్తాడు.' అని అడిగితే 'ఏం, నీ బాబుగారి నౌకరా? వస్తే రేపే వస్తారు. లేకపోతే ఆరునెలలవరకూ రారు' అని జవాబు వచ్చింది.

ఇక ఉపాయం? సర్వత్ర అంధకారమే! ఇక్కడ మంగళా అనిత్యప్రపంచాన్ని వదిలి ముందుకు సాగుతోంది. ఆమె అంధకారం వదిలి ప్రకాశంవైపు ఎంత తొందరగా వెళ్ళతోందో, అంత తొందరగా భజరాం ప్రకాశంనుంచి అంధకారంవైపు వెళ్ళుతున్నాడు. పిల్లలిద్దరూ దిగంబరులై, ఆకలితో తల్లి దగ్గర కూర్చున్నారు. భజరాంస్థితి వర్ణనాతీతంగా ఉన్నది.

ఒకరాత్రి మంగళాకు హఠాత్తుగా మెలకువ వచ్చింది. అతి చిన్న హీనస్వరముతో ఆమె భర్తను దగ్గరకు పిలిచింది. ఏడుస్తూ భజరాం ఆమెవైపు వంగాడు. ఆమె తన శీతల బాహువుల నాతని మెడపైన వేసింది. ఆమె కంఠము రుద్ధమైంది. శూన్య దృష్టికల కళ్లలోనుంచి వేడి ముత్యాలు రాలాయి. యమధర్మరాజు ఆమెను యమాలయము తీసుకు వెళ్లాడు.

* * *

మంగళా లేకపోటంవల్ల గనిలో ఏమీ లోటు రాలేదు. ఒక్క మంగళాస్థలం భర్తీచేయడానికి వందలకొలది మంగళాలు తమ సర్వస్వము ధార పోయడానికి ఈ రోజునకూడ గనియొక్క విశాల ద్వారాన్ని కటకటలాడిస్తున్నారు.

---

## ఆహార ధాన్యాల ధరలు

(8-వ పేజీ తరువాయి)

ఉండడం మూలంగా, కంట్రోల్ ధరలే హెచ్చుగా ప్రభుత్వం నిర్ణయించేటట్లు చేయగలిగారు. కంట్రోల్ ధరలు లాభంపొందడానికి తగినంత హెచ్చుగా ఉన్నప్పటికి, వీటిని ఒక ప్రక్కకునెట్టి, దొంగమార్కెట్‌లో వర్తకులు రతమ వస్తువులను విపరీతమైన ధలకు విక్రయించుకోగలిగారు. ఈ వస్తువులు కావలసినంతగా మార్కెట్‌లో లేకపోవడమే, దొంగమార్కెట్ ప్రవృద్ధిగావడానికి వీలైంది. కంట్రోల్‌ను కట్టుదిట్టంగా అమలు పరచవలసిన ఆవశ్యకత ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వమూ, రాష్ట్రప్రభుత్వాలూ పెట్టుబడిదారుల ప్రాబల్యానికి దాసోహమని కొన్నివస్తువుల ధరలపై కంట్రోళ్లను రద్దుచేసింది.

పెద్దా-చిన్నా తారతమ్యం లేకుండా, యావన్మందీ కర్షకుల క్షేమాన్ని ఆకాంక్షించి, వ్యవసాయపనిముట్లు, తదితర జీవితావసర వస్తువుల ధరలను కంట్రోలుచేయడం, ధాన్యం ధర పెంచకుండా, పంటను అధికంచేయడం యిది ప్రభుత్వం నిర్వహించవలసిన కర్తవ్యం.

కాబట్టి యీ తరుణంలో ధాన్యం ధర పెంచితే, అది ధనక్లిష్టపరిస్థితి మరింత ఎక్కువగా యేర్పడడానికి దారితీస్తుంది. కర్షకసామాన్యానికి యేవిధంగాను తోడ్పడదు. కరువు యేర్పడుతుంది. ప్రజాబాహుళ్యం విపరీతమైన అవస్థకు లోనుగావలసివస్తుంది.

## భారత రాజకీయాలు

(4-వ పేజీ తరువాయి)

వెళ్లిపోవు ముస్లిం కాందిశీకుల సంఖ్య, పశ్చిమ పంజాబ్ నుండి వచ్చివేస్తున్న ముస్లిమేతరుల సంఖ్యకు సమానంగానే వుంటుంది. కాబట్టి తూర్పు పంజాబ్‌నుండి కూడా చాలమంది ముస్లిములు వెళ్లిపోవలసివున్నారు. కాని విచిత్రమేమంటే, వీరిని జాగ్రత్తగా పంపించేబాధ్యతా, అచ్చటివారిని సురక్షితంగా తెచ్చుకునే బాధ్యతా భారత ప్రభుత్వంపైననే వున్నవి. పాకిస్థాన్ సైనికులు చేస్తున్న సహాయం కన్న, అపకారమే ఎక్కువగా నున్నట్లనిపిస్తుంది.

వచ్చివేస్తున్న కాందిశీకులకు పునరావాసం కల్పించటం చాల కష్టసాధ్యమైన పని. ఇందుకొరకు భారత ప్రభుత్వం ఒక ప్రత్యేక మంత్రిని ఇదివరకే నియోగించింది. ఇప్పుడు మరొక మంత్రిని కూడా ఆ పనికి నియోగించింది. ఇందుకొరకు శ్రీ గోపాలస్వామయ్యంగారు మంత్రివర్గము‌లో చేర్చుకోబడినారు. తూర్పు పంజాబ్ సంస్థానములగు పాటియాలా, నాభా, ఫరీద్‌కోట్, కపుర్థల, జింద్ సంస్థానములనుండి కూడ ముస్లిములు వెళ్ళిపోతున్నారు. ఈ సంస్థానముల గుండా పోవుచున్న రైళ్ళకు చాల ప్రమాదములు జరిగినవి. అందువలన ఈ సంస్థానముల ప్రతినిధులను సమావేశపరచి, రైలు మార్గమును సురక్షితముగా నుంచవలసినదనియు, కాందిశీకులకు పునరావాసం కల్పించుటలో తమ చేతనైనంత సహాయము చేయవలసినదనియు సర్దార్ పటేల్ విజ్ఞప్తిచేశాడు. సంస్థానాధీశ్వరు లందరూ తాము సంపూర్ణముగా సహాయం చేయగలమని వాగ్దానం చేశారు.

సింధురాష్ట్రంనుండి వచ్చివేయుటకు 50 వేలమంది ముస్లిమేతరులు నాకా సౌకర్యముల కొరకు దరఖాస్తుచేశారు. సింధు ప్రధాని ప్రకటించినట్లు వీరందరూ వచ్చివేస్తున్నది కేవలం భయావహులై కాదనీ, సింధులో పరిస్థితులు విషమించి, ముస్లిమేతరులు వెళ్లిపోక తప్పనిపరిస్థితులు ఏర్పడినవని, కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్యకృపాలనీ ప్రకటించారు. సరిహద్దు రాష్ట్రములోనున్న ముస్లిమేతరులసంగతి తెలియనే తెలియటం లేదు. ఏనాటికైనా వున్నదే గాబట్టి, సాహసవంతంగా, త్వరలో, చురుకుగా ఈ సమస్యను పరిష్కరించటానికి భారత ప్రభుత్వం పూనుకోవలెను.

పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకొనక పోయినచో, యుద్ధంకూడా తప్పక పోవచ్చునని మహాత్మ గాంధి సూచించారు. కాని ప్రస్తుత మత సమస్యా పరిష్కారమునకు తనకు సలహా నిచ్చి తోడ్పడవలసిందని పాకిస్థాన్ ప్రభుత్వం బ్రిటన్ ఇండియాలనేగాక యితర అధినివేశము లన్నిటిని కూడ కోరినట్లు తెలుస్తున్నది. పాకిస్థాన్ రాజనీతి చాల చమత్కారముగా నున్నదిగాని సహాయకారిగా లేదు. పంజాబ్ కల్లోలములను, పాకిస్థాన్‌లోని ముస్లిమేతర వర్గముల సంరక్షణను పరిశీలించుటకు ఐక్యరాజ్యసమితి కొందరు ప్రతినిధులను పంపవలసిందని పాకిస్థాన్ ఉద్యోగి ఒకరు సూచించారు. ఈ డంబముల అంతర్యము తెలిసినా, ఫలితమేమో చూడవలసి యున్నది.

* * *

ఢిల్లీ నగరం ప్రశాంతంగా వున్నది. పాకిస్థాన్‌లో జీవించటంకన్న హిందుస్థాన్‌లో మరణించటం మేలని ముస్లిం నాయకులు ప్రచారం చేస్తున్నారు. ఢిల్లీలోని కాందిశీకులను వారి వారి యిండ్లకు పంపించివేయుటకు భారతప్రభుత్వం ఆలోచిస్తున్నది. ద్విజాతి సిద్ధాంతం తమ్ము వంచించిందనీ, పాకిస్థాన్ ప్రభుత్వం తమ్ము నిర్దాక్షిణ్యంగా నిర్లక్ష్యంచేసి, ద్రోహంచేసిందనీ ఒరిస్సా లీగ్ నాయకుడు వాపోతున్నాడు. ప్రాక్పశ్చిమ పంజాబులలో శాంతి సైనికులుగా పని చేయుటకు రెండు దళములు స్థాపించవలెనని మౌలానా ఆజాద్ నిశ్చయించి, స్వచ్ఛందముగా వానిలో జేరవలెనని ఉభయవర్గములకు విజ్ఞప్తి చేసినాడు. ఆ విజ్ఞప్తిప్రకారం చాలమంది హిందువులు, సిక్కులు, ముస్లింలు, ఆదళములలో జేరుచున్నారు. ఢిల్లీనగరములో పరిస్థితి బాగా చక్కబడినతరువాత తాను పంజాబ్ వెళ్ళనున్నట్లు గాంధీజీ ప్రకటించారు. కాందిశీకులు వదలిపెట్టివెళ్లిన ఆస్తులను సంరక్షించుటకు ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వములు ప్రత్యేక ఉద్యోగులను నియమించినవి. మత సంక్షోభమువలన, క్రొత్తగా ఏర్పరుచబడిన తూర్పు పంజాబ్ రాష్ట్రమునకు మూడుకోట్ల రూపాయల కొరత ఏర్పడుచున్నది.

వర్గసంక్షోభముల నశించుటకు ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వములు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, అమెరికన్ దేశీయశాఖ తాత్కాలిక కార్యదర్శి రాబర్ట్ లానెట్ ఒక ప్రకటనచేశాడు.

* * *

కథియవాడ్‌లోని జునాగఢ్ సంస్థానం పాకిస్థాన్‌లో చేరటంవలన యితర సంస్థానములకు భయావహమగుచున్నది. జునాగఢ్‌లోని ప్రజలు నూటికి 81 వంతులు ముస్లిమేతరులు. సింధు, పంజాబ్‌లనుండి వచ్చిన ముస్లిముల ప్రోద్బలముచే నవాబు పాకిస్థాన్‌లో జేరాడు. జునాగఢ్ సంస్థానము ఒకటిగా కలిసివుండక, నాలుగైదు ముక్కలుగావుండి, మధ్యమధ్య ఇండియా యూనియన్‌లో జేరిన సంస్థానము లున్నవి; నామమాత్రంగా జునాగఢ్‌కు కప్పం కడుతున్న మంగ్రోల్, బాబరియావాడ్ సంస్థానములు భారత యూనియన్‌లో జేరినవి. అందువలన జునాగఢ్ సమస్య విషమించినది. జునాగఢ్‌కు కొద్దిగా సముద్రతీరముకూడా వున్నది. అందువలన ఓడల ద్వారా సింధునుండి ముస్లింలువచ్చి, జునాగఢ్ ప్రజలను హింసిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయమై కథియవాడ్ సంస్థానములతరఫున నవానగర్ మహారాజా జామ్‌సాహెబ్ భారతప్రభుత్వంతో ఆలోచిస్తున్నాడు. ఈయనచేసిన ప్రకటనకు ఆక్షేపణగా, పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్ న్యాయశాస్త్రరీత్యా జునాగఢ్‌కు పాకిస్థాన్‌లో జేరే హక్కు వున్నదని ప్రకటించాడు. జునాగఢ్ సంస్థానపు ప్రజాభీష్టం తెలుసుకోకుండా, ప్రక్కనున్న సంస్థానముల శ్రేయస్సును నిర్లక్ష్యంచేసి, భారతదేశము మధ్యలోవున్న సంస్థానము పాకిస్థాన్‌లో జేరటం అసమంజసం. ఈ విషయమై భారత ప్రభుత్వం కఠినచర్య తీసికొనకపోయినచో, తక్కిన సంస్థానములకు లోకువై పోగలదు. కథియవాడ్‌లోని దునావదార్ సంస్థానము కూడా పాకిస్థాన్‌లో జేరినది. బొంబాయిలోని జునాగఢ్ ప్రజలందరూ తమ నవాబ్ చర్యను ఖండిస్తూ, జునాగఢ్ స్వాతంత్ర్యము సంపాదించుటకు సన్నద్ధమై శ్యామలదాస్ గాంధి ఆధ్వర్యమున నొక తాత్కాలిక ప్రభుత్వము నేర్పరచినారు. వీరు రాజకోటలో మకాము చేసి తమ కార్యక్రమము సాగింతురు.

* * *

మైసూర్ సంస్థానములో సత్యాగ్రహోద్యమము యథారీతిని జరుగుచున్నది. భద్రావతి, రాబర్ట్‌సన్ పేటలలో పోలీసు కాల్పులు జరిగినవి. అరెస్టులు ప్రతిచోటా జరుగుచునేవున్నవి. 43 రు ఖైదీలు విడుదల చేయబడిరి, గాని నాయకులెవ్వరినీ విడుదల చేయలేదు. కోలార్ బంగారపు గనులలో సమ్మె జరుగుతున్నది. స్త్రీలు, విద్యార్థినులు సత్యాగ్రహం చేస్తూనేవున్నారు. మద్రాసునుండి వెళ్లిన విద్యార్థిదళం అరెస్టు చేయబడెను. మైసూరు సంస్థానంలో మొత్తం ఆరు వార్తాపత్రికలు నిషేధింపబడినవి; వీనిలో ఒకటి మాత్రమే సంస్థానంలో ప్రకటింపబడేది. అనుమతి పొందకుండా "ధిక్కార" అను పత్రిక ఒకటి సంస్థానములో ప్రచురింపబడుతున్నది.

శుభముహూర్తము జూచి మైసూర్ మహారాజా మరొక ప్రకటన చేశాడు. శాసనసభలో ఎన్నుకొనబడిన సభ్యులచే ఎన్నుకొనబడిన రాజ్యాంగచట్టసంఘ మొకటి ఏర్పడి, క్రొత్త రాజ్యాంగ చట్టమును రచించును; కొన్ని ప్రత్యేక విషయములలోతప్ప, తక్కిన విషయములలో శాసనసభకు బాధ్యులైన మంత్రులకు సంపూర్ణ అధికారము వుండును. మహారాజా ప్రకటనలోని క్రొత్త విషయము లివి. తిరువాన్కూరు మహారాజా ప్రత్యేక విషయములేమీ వుంచుకొనలేదనే చెప్పాలి; మైసూర్ మహారాజు చాల అధికారం వుంచుకున్నాడు. సత్యాగ్రహం చేసి అరెస్టయిన నాయకుల విడుదల సంగతి ఇప్పుడు ఆలోచింపబడుతున్నది; తాత్కాలిక మంత్రివర్గ నిర్మాణ ప్రసక్తియే లేదని దివాన్ విస్పష్టీకరించాడు. ఈ క్రొత్తసూచనలు మైసూరు హిందూనాయకులకు సంతృప్తికరముగానే వున్నది. కాని కాంగ్రెసు నాయకులకు ఎంతవరకు సంతృప్తికరముగా నుండునో చెప్పజాలను.

* * *

హైదరాబాదు సంస్థానములోకూడ సత్యాగ్రహోద్యమము యథారీతిని జరుగుచునే యున్నది. సికిందరాబాదువంటి పట్టణాలలోనేగాక పల్లెపల్లెలలోను అరెస్టులు జరుగుతున్నవి. గ్రామోద్యోగులు, ఆహారకమిటీ సభ్యులు అసంఖ్యాకంగా రాజీనామా లిస్తున్నారు. తాటిచెట్లు నరికివేయబడుతున్నవి. సత్యాగ్రహోద్యమం ప్రారంభమైనప్పటినుండి యింతవరకు 3,283 గురు అరెస్టయినారు; వారిలో 1,553 గురు ఆడ్రగులు. పోలీసుల కాల్పులవలన మరణించినవారిసంఖ్య 68. సత్యాగ్రహోద్యమం అతి తీవ్రంగా, సర్వతోముఖంగా వ్యాపింపజేసి, ప్రభుత్వపరిపాలనాయంత్రమును నిర్మూలించవలెనని సంస్థాన కాంగ్రెసు కోరుతున్నది. గ్రామోద్యోగులు మొదలగు అధికారుల రాజీనామాల తరువాత పంచాయితీ రాజ్యం ఏర్పరచటం ద్వారా యీ వుద్యమం ప్రారంభం కాగలదు.

నిజాంప్రభువు భారతయూనియన్‌లో జేరుటకు సుముఖుడుగానే వున్నాడు గాని, భారత ప్రభుత్వం విధిస్తున్న షరతులకు ఒప్పుకొనుట తన కపమర్యాద యని భావిస్తున్నట్లు తెలుస్తున్నది. ముస్లిముల సంస్థయగు ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంస్థ, నిజాం భారతప్రభుత్వంలో జేరితే, సాయుధవిప్లవం లేవదీస్తామని బెదిరించినట్లు, ఆ విప్లవం అణచుటకు తగినశక్తి తమకు లేదని మంత్రులు, పెద్దపెద్ద అధికారులు నిజాం ప్రభువుకు చెప్పినట్లు, అందువలన ఆయన భారత ప్రభుత్వంలో చేరుటకు నిరాకరించుచున్నట్లు కూడా వార్తలు వస్తున్నవి.

* * *

కాంగ్రెస్ సంస్థ భవిష్యత్తును గురించి ఆలోచించి సిఫార్సులు చేయమని కాంగ్రెసు అధ్యక్షుడు రాష్ట్రకమిటీల అధ్యక్ష కార్యదర్శులను కోరెను. కాంగ్రెస్ భవిష్యత్తులో సాంఘిక ప్రజాస్వామ్యము నవలంబించి కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్యము కొరకు కృషిచేయు సంస్థగా నుండవలెనని వారు సిఫార్సుచేసిరి. కాంగ్రెస్ పక్షం సామాన్యముగా ప్రభుత్వములో నుండును గాబట్టి, కాంగ్రెస్‌కు కార్యదర్శియేగాని అధ్యక్షుడు వుండవలసినవసరము లేదనికూడ వీరు సూచించిరి.

బొంబాయిలో గుడ్డలమిల్లులలో సమ్మె జరుగుతున్నది. 28 మిల్లులలో ప్రారంభమైన ఈ సమ్మె 38 మిల్లులకు వ్యాపించినది. ఈ సమ్మెవలన ఇంతవరకు దేశమునకు 1 కోటి గజములు నష్టమైనది. సమ్మెజరిగిన ప్రతిరోజుకు 40 లక్షల గజములగుడ్డ నష్టమైపోగలదు. ఈసమ్మె అశాస్త్రీయమనియు, పనిలో జేరవలసిందనీ కార్మికశాఖమంత్రి నందాగారు కార్మికులకు హెచ్చరికచేశారు. సమ్మె పరిష్కార ప్రయత్నములు సరిగా జరుగుటలేదు.

విదేశములనుండి 86 వేల టన్నుల ఆహారధాన్యంతో ఓడలు బొంబాయి చేరినవి. ఇందులో 4 వేల టన్నులు మద్రాసురాష్ట్రానికి పంపుతారు. ఇవిగాక 30 వేల మణుగుల రాగులు ఒరిస్సా నుండి మద్రాసు వస్తవి.